# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 17 | 20.09.2025 | శనివారం | పేజీలు : 02


# మండల పరిషత్‌లో అసలు.. ఏం జరుగుతుంది..?

- కార్యదర్శుల పనితీరుపై విమర్శలు
- ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహార శైలి..!

పాలకుర్తి నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శుల పనితీరు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతోంది.. ప్రస్తుతం సర్పంచులు లేకపోవడంతో ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారు. ఎక్కడ ఏం దొరుకుతుందోనని నిత్యం కొందరు కార్యదర్శులు జేబులు నింపుకునే వేటలో నిమగ్నమయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతరత్రా అభివృద్ధి పనుల విషయంలో కొందరు బహిరంగంగానే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

*- పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి*




2 లో




## భద్రకాళి ఆలయంలో నాయిని పూజలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** శరన్నవరాత్రుల నేపథ్యంలో భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. అమ్మవారినీ దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న శరన్నవరాత్రుల ఏర్పాట్లను నాయిని పరిశీలించారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నాయిని కోరారు. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు.






# మండల పరిషత్‌లో జరుగుతుంది..?

- **కార్యదర్శుల పనితీరుపై విమర్శలు**
- **ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహార శైలి..!**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :**



పాలకుర్తి నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శుల పనితీరు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతోంది.. ప్రస్తుతం సర్పంచులు లేకపోవడంతో ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారు. ఎక్కడ ఏం దొరుకుతుందోనని నిత్యం కొందరు కార్యదర్శులు జేబులు నింపుకునే వేటలో నిమగ్నమయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతరత్రా అభివృద్ధి పనుల విషయంలో కొందరు బహిరంగంగానే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అలాంటి కార్యదర్శులను ఉన్నతాధికారులు పలుమార్లు హెచ్చరించిన వారి వ్యవహారంలో.. పనితీరులో ఎలాంటి మార్పు రాకపోవడం విశేషంగా చెప్పొచ్చు. ఎంపీడీవోలు పదేపదే సమావేశాల్లో పనితీరు మార్చుకోవాలని చెబుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పాలకుర్తి మండలంలో 38 గ్రామ పంచాయతీలుగాను 33 మంది కార్యదర్శులు విధి నిర్వహణలో ఉన్నారు. ఐదు పంచాయతీల్లో మాత్రం కార్యదర్శులు లేరు.

## ఎమ్మెల్యే, అధికారుల సీరియస్..

కార్యదర్శుల పని తీరుపై ఎంపీడీవో రవీందర్ ను 'పాలకుర్తి వాణి' ప్రతినిధి వివరణ కోరగా... పలుమార్లు హెచ్చరించిన వారిలో మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికే పలువురు కార్యదర్శులు మారిన మరికొందరు మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. 80 శాతం మంది నిజాయితీగానే పని చేస్తున్నారని, కొందరు మాత్రం విధులకు సైతం దుమ్ము కొట్టడం చర్చనీయాంశంగా మారుతుందన్నారు. మరికొందరు సంఘాలు, సమావేశాల పేరుతో విధులకు హాజరు కాకపోవడం సరికాదని సూచించారు. మరోపక్క అభివృద్ధి పనులు, కార్యక్రమాల్లో కార్యదర్శులు చీతివాటం చూపడంపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సీరియస్ అవుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లగా.. పండుగల అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని సమాధానం ఇచ్చారు. అటు మండల పరిషత్ కార్యాలయంలో కిందిస్థాయి సిబ్బంది, కొందరు ఆపరేటర్లు సైతం ఇతరత్నం మార్గాలను ఎన్నుకుంటున్నారు. రెండు మూడు పంచాయతీలకు చెందిన కార్యదర్శులకు వారు సహకరిస్తూ అభివృద్ధి పనుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పలువురు బాధితులు నేరుగా పాలకుర్తి వాణి ప్రతినిధికి ఆధారాలు ఇవ్వడం వారి పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఆయా ఆధారాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ జిల్లా 320 F గవర్నర్ డా.చంద్ర శేఖర్ ఆర్య, సతీమణి డా.రాజేశ్వరి పుట్టిన రోజు సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి ఆధ్వర్యంలో లయన్ బైరు గౌతమ్ పుట్టిన రోజును జిల్లా కేంద్రంలో నిర్వహించారు. పలువురు తొలిసారిగా రక్తదానం చేశారు. పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంత చిన్న వయసులో రక్తదానం చేసిన యువకులను అభినందించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు, బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు కరుణాకర్ రాజు, మోర్తాల దివ్య, రక్త దాతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



# సర్కారు బడికి టీవీ అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహా స్వామి అఖండ జ్యోతి వ్యవస్థాపకులు తాళ్లపల్లి చంద్రశేఖర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సుమారు 15,000 విలువ గల టీవీని కానుక రూపంలో అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ టీవీని అందుకున్నారు. పాఠశాల అభివృద్ధిని చూసి, తన వంతు సహాయంగా పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకున్నానని దాత సందేశంలో తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శ్రీనివాస్, N.శ్రీనివాస్, విజేందర్, మంజుల, శ్రీలత, ఏఏపిసి చైర్మన్ శ్రీలత, అరుణ, సిఆర్పిలు కిషన్, సరేష్ పాల్గొన్నారు.




# నిరాదరణ బాలలకు విద్య అందించడమే ధ్యేయం

- **వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఆపరేషన్ స్మాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బాలలకు ఎడ్యుకేషనల్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం వరంగల్ లో చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరై బాలలకు కిట్లు అందజేశారు. బడి బయట ఉన్న పిల్లల్ని, బాల కార్మికులు, నిరాదరణ కలిగిన బాలలను గుర్తించి, వారికి విద్య అందించడమే ముఖ్య ఉద్దేశం. కార్యక్రమంలో వరంగల్ ఈస్టు జోన్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ అంకిత్ కుమార్ మాట్లాడుతూ.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి చొరవ తీసుకోవడం అనేది తెలంగాణ రాష్ట్రంలో ప్రథమం అన్నారు. సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహాయంతో పిల్లలకు ఉచితంగా బ్యాగులు పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందజేశారు. మామునూర్ ఏసీపీ వెంకటేష్, సురేష్ కుమార్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వసుధ, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, డాన్ బాస్కో ఎన్జీవో ఫాదర్ కోసి ,సంస్థ కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ ,ఎం అజయ్ కుమార్ యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్ ఐ సుధాకర్, శ్రీనివాస్ ,రామారావు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



# గీత కార్మికునికి ఆర్థిక సాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం విసునూరు గ్రామానికి చెందిన బాలగని కుమార్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుంచి జారిపడ్డారు. నడుము విరిగి తాటి చెట్లను ఎక్కలేక మంచాన పడ్డారు. కుటుంబ పోషణ భారంగా మారింది. రాష్ట్ర గౌడ యూనిఫామ్ ఆఫీసర్స్ యూనియన్ బాధ్యులు, కే జి ఎఫ్(ఎన్నారై) బాధ్యులు శుక్రవారం ఆ కుటుంబాన్ని సందర్శించి వారి కష్టసుఖాలను తెలుసుకొని బాలగాని కుమార్ కుటుంబానికి 50 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి రవీందర్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ చంద్రయ్య గౌడ్, మలక్పేట ఎస్హెచ్ఓ నరేందర్ గౌడ్, దూల్పేట ఎస్సై సైదులు గౌడ్, ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దీపిక గౌడ్, పాలకుర్తి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పద్మ గౌడ్, కేజీ కేస్ రాష్ట్ర నాయకులు కారుపోతుల వేణు, వెంకటయ్య, తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్, కుర్ర ఉప్పలగౌడ్, సభ్యులు కమ్మగానీ నాగన్న గౌడ్, మాటూరి యాకయ్య గౌడ్, సత్తయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండ్లు, బ్రెడ్స్ పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, రాజ్యలక్ష్మి దంపతుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సభ్యులు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. రాజా రమ్య (డాక్టర్ ఎం.బుచ్చిరెడ్డి) హాస్పిటల్ లోనూ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, కార్యదర్శి దేవసాని కృపాకర్, కోశాధికారి పబ్బా సంతోష్, షీలా చంద్రశేఖర్, ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ ఎం. బుచ్చిరెడ్డి, జైపాల్ రావు, రవీందర్, వేణుగోపాల్, దామోదర్, సంతోష్ కుమార్, సోమేశ్వర్, అబ్బాస్ అలీ, డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.



# పోషనాభియన్ తల్లిదండ్రులకు అవగాహన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కొడకండ్ల మన తెలంగాణ ఐసిడిఎస్ ఆద్వర్యంలో జరుగుతున్న పోషణ మాసం కార్యక్రమం లో బాగంగా మండలం లోని రామవరం గ్రామంలో 4వ అంగన్వాడీ సెంటర్ లోపోషనబియాన్ తల్లిదండ్రులకు అవగాహనా కల్పించారు, ఈ సందర్భంగా ఆకు కూరలు, పిండి వంటలు తీంటామనీ,ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త బాల్నె రేణుక, తల్లిదండ్రులు, గర్భిణులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341